క్లుప్తంగా

నేడు గోపన్‌పల్లిలో సీతారాముల కల్యాణం

రాయదుర్గం: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపన్‌పల్లిలోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో కల్యాణోత్సవం ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు.

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమోటా 20, పచ్చిమిర్చి 60, బెండ 60, కాకర 50, దొండ 40–50, దోస 40, ఆలు 20–30, చామ 80, కీర 25–30, బీర 60, వంకాయ 30, గోకర 50–60, బీన్స్ 80, బీట్‌రూట్ 30, క్యాప్సికమ్ 60, క్యాబేజీ 20–30, క్యారెట్ 30, చిక్కుడు 70, ఉల్లి 100 (5–6 కేజీలు), మునగ (2) 10, క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 30, అల్లం 100, వెల్లుల్లి 140.

ఒకరికి కరోనా పాజిటివ్

గచ్చిబౌలి: కొండాపూర్‌లోని జిల్లా స్థాయి ఆస్పత్రిలో కరోనా పరీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం 20 మందికి పరీక్షలు నిర్వహించగా ఒకరికి పాజిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఎవరికైనా కరోనా లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.

ఏప్రిల్ 10న 'జీ20 దేశాలలో విద్య'పై చర్చ

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఉర్దూ మీడియం టీచర్స్(సీపీడీయూఎంటీ) ఆధ్వర్యంలో ప్రత్యేక ప్యానెల్ చర్చా కార్యక్రమాన్ని ఏప్రిల్ 10న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సీపీడీయూఎంటీ డైరెక్టర్ ప్రొఫెసర్ మహ్మద్ అబ్దుల్ సమీ సిద్దిఖీ తెలిపారు. ఉదయం 11 గంటలకు సీపీడీయూఎంటీ ఆడిటోరియంలో 'జీ–20 దేశాలలో విద్య' అనే అంశంపై ప్యానెల్ చర్చా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా ప్రొఫెసర్ వివియోస్ వాలెస్ థామస్, ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీఐ ప్రొఫెసర్ అమీర్‌ఉల్లాఖాన్, మ్యాథమెటిక్స్ ప్రొఫెసర్ సయ్యద్ నజాముల్‌హసన్, ఓఎస్‌డీ–2 ప్రొఫెసర్ సిద్దిఖీ మహ్మద్ మహమూద్ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్: దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 300 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కార్పొరేటర్లతో కలిసి వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందన్నారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తహసీల్దార్లు వంశీమోహన్, గోవర్ధన్, ఆర్‌ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజాగూడ రోడ్డును పరిశీలించిన అధికారులు



రాయదుర్గం: ఖాజాగూడ కారిడార్‌లోని మధురానగర్, ఖాజాగూడ రోడ్డును జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శంకరయ్య, జలమండలి జనరల్ మేనేజర్ రాజశేఖర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ తదితరులు ఎలక్ట్రికల్, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి ఇక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా మధురానగర్, ఖాజాగూడలోని మురుగు కాలువలను పరిశీలించారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ కాలువల్లో డమ్మీ విద్యుత్ కేబుల్, తాగునీటి పైప్‌లైన్‌ను వెంటనే మార్చాలని అధికారులు నిర్ణయించారు. రోడ్లపైకి మురుగునీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్స్



మయూరి నగర్‌లో కుంగిన మ్యాన్‌హోల్



దత్తసాయి కాలనీలో కుంగిన మ్యాన్‌హోల్

- వాహనదారుల ఇక్కట్లు
- తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న వైనం
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మియాపూర్: డివిజన్ పరిధిలోని ప్రధాన రోడ్లపై మూతలు లేని మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. ధ్వంసమైన, మూతలు లేని మ్యాన్‌హోళ్ల కారణంగా వాహనదారులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారని, దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో మ్యాన్‌హోళ్లు కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. లక్షల రూపాయాల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ, వరద నీటి కాలువలు, మ్యాన్‌హోల్ మూతలు మున్నాళ్లకే ధ్వంసమైపోతున్నాయి. ప్రతి సంవత్సరం మ్యాన్‌హోళ్ల మరమ్మతుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా సమస్య శాశ్వతంగా పరిష్కారం కావడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకుండా పనులు చేపడుతుండడంతో మున్నాళ్లకే ధ్వంసమైపోతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని దత్తసాయి కాలనీ, మయూరినగర్, ఎంఏనగర్, ప్రశాంత్‌నగర్, లక్ష్మీనగర్ కాలనీల్లో మ్యాన్‌హోళ్లు కుంగిపోయి కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల మూతలు లోపలికి కుంగిపోగా మరికొన్ని చోట్ల రోడ్డుకు ఎత్తుగా ఏర్పాటు చేయడం, మూతలు ధ్వంసం కావడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

◆ మ్యాన్‌హోళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే నిర్మాణం చేపట్టిన కొద్ది రోజులకే ధ్వంసమైపోతున్నాయని, వాటికి మరమ్మతులు చేసినా కొన్ని రోజులకే మళ్లీ అదే స్థితికి చేరుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల కక్కుర్తి కారణంగా ప్రజాధనం వృథా అవుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మ్యాన్‌హోళ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



ప్రశాంత్‌నగర్ నుంచి ఎంఏనగర్ వెళ్లే ప్రధాన రోడ్డులో ధ్వంసమైన మ్యాన్‌హోళ్లు

టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేస్తున్న సాయిబాబా

రాయదుర్గం: విద్యార్థులు పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు. ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఖాజాగూడ జెడ్పీహెచ్ఎస్ మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు టీచర్ రామచంద్రయ్య రచించిన పుస్తకం 'బాలగేయాలు'ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రాంరెడ్డి, నరహరి, విద్యా కమిటీ చైర్మన్ సావిత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక జాతర

పటాన్‌చెరు టౌన్: సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకలుగా జాతర్లు నిలుస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లలో శ్రీరేణుక ఎల్లమ్మ జాతర్లో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని నిర్వాహకులు ఆయన దృష్టికి తీసుకరావడంతో రూ.1,75,000లతో బోరు వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ...మంత్రి కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మణ్, సతీష్, శ్రీనివాస్, నిరంజన్, రమేశ్, గణేశ్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

హఫీజ్‌పేట్: బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సూచించారు. బుధవారం న్యూ హఫీజ్‌పేట్‌లోని ఫ్రెండ్స్ ఫంక్షన్‌హాల్‌లో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అన్నారు. పార్టీ అధ్యక్షుడు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనం నిర్వస్తున్నట్లు తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు, ఏరియా కమిటీ సభ్యులు, బస్తీల అధ్యక్షులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, ఎంపీ రంజిత్‌రెడ్డి తదితరులు

ఎట్టకేలకు రిజిస్ట్రేషన్ కార్యాలయం

ఇక పటాన్‌చెరులోనే అన్ని లావాదేవీలు

పటాన్‌చెరు: పటాన్‌చెరు నియోజకవర్గంగా ఏర్పడిన నాటి నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయం వస్తుందని ఆశించిన స్థానికుల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. సంగారెడ్డి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధి నుంచి వచ్చే నెల ఒకటో తేదీన పటాన్‌చెరులో సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు కానుంది. పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయంలో కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లతో కూడిన కార్యాలయం, సిబ్బందితో ప్రాథమికంగా పాత తహసీల్దార్ భవంతి(గ్యాస్ గోదాం వెనుక)లో కొత్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు ఇతర ఆస్తులు రిజిస్ట్రేషన్‌తో పాటు పెళ్లిళ్లు, సంస్థల రిజిస్ట్రేషన్లకు ఇక నుంచి సంగారెడ్డి కార్యాలయం వెళ్లాల్సిన పని తప్పింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేసిన కృషితో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇదిలా ఉండగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటుకు విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వులు(జీఓ)లో కొన్ని లోపాలు ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పటాన్‌చెరుకు తరలిరానుందని ఆ జీఓలో వెలువరించారు. అయితే దానిపై స్పష్టత కొరవడిందని అధికార వర్గాలు పేర్కొన్నారు. ఆ జీఓ సవరణ ప్రక్రియ కొనసాగుతుందని, మొత్తానికి పటాన్‌చెరులో వచ్చే నెల ఒకటి నుంచి రిజిస్ట్రేషన్ లావాదేవీలు ప్రారంభం కానున్నాయని చెబుతున్నారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి కసరత్తు చేస్తున్నారు.

త్వరలో గృహలక్ష్మి పథకం

జిన్నారం(పటాన్‌చెరు): మహిళలకు ఉపయోగపడే విధంగా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయనున్నదని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గుమ్మడిదలలో మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిమిదేళ్లలో ఎప్పుడూ లేనంతగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ప్రతిపక్షాలకు ఓటు అడిగే నైతిక హక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు హుస్సేన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

సోలక్‌పల్లి నుంచి రాళ్లకత్వ, శివానగర్‌ల మీదుగా కంజర్ల వరకూ డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రీబీటీ కోసం రూ.1.50కోట్ల నిధులు మంజూరు కాగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్పందించి తన సొంత, సీఎస్ఆర్ నిధులు కేటాయించి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు రూ.10కోట్లతో చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం తెల్లాపూర్‌లో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛత ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఇంటిని ఏవిధంగా శుభ్రంగా ఉంచుకుంటామో ఆదే విధంగా పరిసరాలను శుభ్రంగా ఉచ్చుకోవాలని కోరారు. మనం ఉండే పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు .తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను నిషేధించామని, వ్యాపారస్తులు, ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో తడి, పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



బహుమతులు అందజేస్తున్న సుధారాణి

పటాన్‌చెరు: ప్రస్తుత కాలంలో మహిళలు రాజకీయం, విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో సర్పంచ్ గడ్డం బాలమణి, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జెడ్పీటీసీ సుప్రజ, ఎంపీపీ సుష్మశ్రీలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి సన్మానించారు. అనంతరం జెడ్పీటీసీ సుప్రజ, ఎంపీపీ సుష్మశ్రీ మాట్లాడుతూ.. మహిళలు వంట గదికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని, ప్రపంచంలో మహిళల కన్నా మరో గొప్ప శక్తి లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభ, ఎంపీటీసీ అంజిరెడ్డి, వార్డు సభ్యులు భారతి, వనిత, సోని, లావణ్య, నారాయణ, మహిళలు పాల్గొన్నారు.

హైలైఫ్ జ్యువెల్స్ ఎగ్జిబిషన్ బ్రోచర్ విడుదల



మాదాపూర్: మోడల్స్ వస్త్రాభరణాలను ధరించి ర్యాంప్ వాక్ చేస్తూ హొయలొలికించారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో బుధవారం హైలైఫ్ జ్యువెల్స్ ప్రదర్శనకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మిస్ ఇండియా యూనివర్స్ 2022 దివితరాయ్‌తో కలిసి నిర్వాహకుడు డొమినిక్ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఏప్రిల్ 14,15,16 తేదీల్లో నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్న డిజైన్‌లు, జ్యువెల్స్ గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మోడల్స్ పాల్గొని సందడి చేశారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



తారానగర్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు దృశ్యం



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

శేరిలింగంపల్లి: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి తారానగర్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హబీబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన దవాత్–ఏ–ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఉపవాస దీక్షలతో శాంతి నెలకొంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అందులో భాగంగానే షాదీముబారక్ పథకంతో పాటు వారి అభివృద్ధికి రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీరేశంగౌడ్, రఘునాథ్‌రెడ్డి, ప్రవీణ్, అక్తర్, మహ్మద్‌బేగ్, ఎండీ ఇబ్రహీం, లక్ష్మారెడ్డి, ఖాజాపాషా, సలీం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్–2023లో భాగంగా చందానగర్ సర్కిల్ నుంచి పీజేఆర్ స్టేడియం వరకు చేపట్టిన స్వచ్ఛత ర్యాలీని సినీ దర్శకులు (కార్తికేయ–2 ఫేమ్) చందు మొండేటి, (బింబిసార ఫేమ్) మల్లిడి వశిష్ఠ, సర్కిల్ ఉప కమిషనర్ సుధాంశ్‌లతో కలిసి బుధవారం ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ప్రతి మహిళ తమ ఇంట్లోని తడి, పొడి వ్యర్థాలను వేరు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణానికి పెను ముప్పుగా తయారైన ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, వైద్యాధికారి కార్తీక్, పారిశుద్ధ్య అధికారి శ్రీనివాస్, పర్యావరణ అధికారి సంధ్యారాణి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు, కళ్ల అంజిరెడ్డి స్కూల్ విద్యార్థులు, సర్కిల్ పారిశుద్ధ్య ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన పెరగాలి



కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీ రితిరాజ్ తదితరులు

గచ్చిబౌలి: కరోనా కాలం తర్వాత సైబర్ క్రైమ్‌లు 300 శాతం పెరిగాయని సైబరాబాద్ డీసీపీ రితిరాజ్ పేర్కొన్నారు. ప్రజల్లో మరింతగా సైబర్ నేరాలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. బుధవారం గచ్చిబౌలి డీఎల్ఎఫ్ భవనంలోని కాగ్నిజెంట్ కార్యాలయంలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ స్పేస్ కొత్త మార్గాలతో మరింత క్లిష్టంగా మారుతుందన్నారు. సైబర్ నేరగాళ్లు విభిన్న పద్ధతులను ఉపయోగిస్తున్నారన్నారు. ప్రకటనలు, పెట్టుబడి, అద్దె, రుణం వంటి పలు రకాల మోసాల గురించి ఆమె వివరించారు. కాగ్నిజెంట్ ఉద్యోగులు, ఇన్‌స్పెక్టర్ రవీందర్, సబ్ ఇన్‌స్పెక్టర్ అలీమా, సైబర్ యోధులు, ఎస్సీఎస్సీ కోఆర్డినేటర్లు, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ సందర్శనకు విదేశీ ప్రతినిధుల బృందం



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఫ్రాన్స్ రాయబార కార్యాలయానికి చెందిన ముగ్గురు సభ్యుల బృందం బుధవారం సందర్శించింది. విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం కోసం వారు హెచ్‌సీయూ అధికారులతో చర్చించారు. భారతదేశంలోని దక్షిణ భారత ఫ్రాన్స్ రాయబార కార్యాలయం సైన్స్ అండ్ అకడమిక్ కోఆపరేషన్ విభాగానికి చెందిన ఫ్రాంకోయిస్‌జేవియర్, సైన్స్ అండ్ అకడమిక్ కోఆపరేషన్ ఆఫీసర్ లూసిల్‌గిల్లెట్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫ్రాన్స్ మేనేజర్ మిత్రిన్‌రైఖాన్‌తో కూడిన బృందం హెచ్‌సీయూలో పర్యటించింది. హెచ్‌సీయూలోని అంతర్జాతీయ వ్యవహారాల కార్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ చేతన్‌శ్రీవాస్తవ వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాల గురించి వారికి వివరించారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: గ్రామీణ రహదారుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల చౌరస్తా నుంచి జిన్నారం మండలం కొడకంచి వరకు 6.6 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన బీటి రోడ్డు పనులకు బుధవారం పెద్ద కంజర్ల చౌరస్తాలో మరియు సోలక్ పల్లి చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... మెరుగైన రహదారి సౌకర్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నూతన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఒక కోటి15లక్షలు మంజూరు చేయగా, జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి రూ.7కోట్లు కేటాయించారన్నారు. త్వరితగతిన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్ గౌడ్, పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి

పటాన్‌చెరు టౌన్: మైనింగ్ నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించడంతో పాటు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని లక్డారం గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామంలో సర్వే నంబర్ 747లో టీఎస్ఏ స్టోన్ ఇండస్ట్రీస్ 10.12 హెక్టార్ల విస్తీర్ణంలో రఫ్ స్టోన్, మెటల్ మైనింగ్ కోసం కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో లక్డారం గ్రామస్తులతో పాటు ఎన్‌జీఓలు పాల్గొన్నారు. ఎన్‌జీఓలతో పాటు చాలా వరకు గ్రామస్తులు మైనింగ్ ఏర్పాటును స్వాగతిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తమ అభిప్రాయాలను అధికారులకు తెలిపారు. మైనింగ్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణను అదనపు కలెక్టర్ వీరారెడ్డి, పీసీబీ ఈఈ గీత, పటాన్‌చెరు తహసీల్దార్ పరమేశం , పోలీసు బందోబస్తు మధ్య చేపట్టారు. గ్రామస్తులు దుమ్ము, ధూళి రాకుండా మైనింగ్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. మైనింగ్ ఏర్పాటుపై నిర్వహించిన ప్రజాభిప్రాయల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తానన్నారు. ఆర్డీఓ నాగేశ్, పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి, అమీన్‌పూర్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, పటాన్‌చెరు ఎస్ఐ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు గోపన్‌పల్లిలో సీతారాముల కల్యాణం

రాయదుర్గం: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపన్‌పల్లిలోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో కల్యాణోత్సవం ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు.

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమోటా 20, పచ్చిమిర్చి 60, బెండ 60, కాకర 50, దొండ 40–50, దోస 40, ఆలు 20–30, చామ 80, కీర 25–30, బీర 60, వంకాయ 30, గోకర 50–60, బీన్స్ 80, బీట్‌రూట్ 30, క్యాప్సికమ్ 60, క్యాబేజీ 20–30, క్యారెట్ 30, చిక్కుడు 70, ఉల్లి 100 (5–6 కేజీలు), మునగ (2) 10, క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 30, అల్లం 100, వెల్లుల్లి 140.

ఒకరికి కరోనా పాజిటివ్

గచ్చిబౌలి: కొండాపూర్‌లోని జిల్లా స్థాయి ఆస్పత్రిలో కరోనా పరీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం 20 మందికి పరీక్షలు నిర్వహించగా ఒకరికి పాజిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఎవరికైనా కరోనా లక్షణాలుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.

ఏప్రిల్ 10న ‘జీ20 దేశాలలో విద్య’పై చర్చ

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఉర్దూ మీడియం టీచర్స్(సీపీడీయూఎంటీ) ఆధ్వర్యంలో ప్రత్యేక ప్యానెల్ చర్చా కార్యక్రమాన్ని ఏప్రిల్ 10న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సీపీడీయూఎంటీ డైరెక్టర్ ప్రొఫెసర్ మహ్మద్ అబ్దుల్ సమీ సిద్దిఖీ తెలిపారు. ఉదయం 11 గంటలకు సీపీడీయూఎంటీ ఆడిటోరియంలో ‘జీ-20 దేశాలలో విద్య’ అనే అంశంపై ప్యానెల్ చర్చా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా ప్రొఫెసర్ వివియోన్ వాలెస్ థామస్, ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీఐ ప్రొఫెసర్ అమీర్‌ఉల్లాఖాన్, మ్యాథమెటిక్స్ ప్రొఫెసర్ సయ్యద్ నజాముల్‌హసన్, ఓఎస్‌డీ-2 ప్రొఫెసర్ సిద్దిఖీ మహ్మద్ మహమూద్ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్: దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 300 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కార్పొరేటర్లతో కలిసి వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందన్నారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తహసీల్దార్లు వంశీమోహన్, గోవర్ధన్, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజాగూడ రోడ్డును పరిశీలించిన అధికారులు



రాయదుర్గం: ఖాజాగూడ కారిడార్‌లోని మధురానగర్, ఖాజాగూడ రోడ్డును జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శంకరయ్య, జలమండలి జనరల్ మేనేజర్ రాజశేఖర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ తదితరులు ఎలక్ట్రికల్, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి ఇక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా మధురానగర్, ఖాజాగూడలోని మురుగు కాలువలను పరిశీలించారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ కాలువల్లో డమ్మీ విద్యుత్ కేబుల్, తాగునీటి పైప్‌లైన్‌ను వెంటనే మార్చాలని అధికారులు నిర్ణయించారు. రోడ్లపైకి మురుగునీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్స్



మయూరి నగర్‌లో కుంగిన మ్యాన్‌హోల్



దత్తసాయి కాలనీలో కుంగిన మ్యాన్‌హోల్

- వాహనదారుల ఇక్కట్లు
- తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న వైనం
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మియాపూర్: డివిజన్ పరిధిలోని ప్రధాన రోడ్లపై మూతలు లేని మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. ధ్వంసమైన, మూతలు లేని మ్యాన్‌హోళ్ల కారణంగా వాహనదారులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారని, దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో మ్యాన్‌హోళ్లు కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. లక్షల రూపాయాల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ, వరద నీటి కాలువలు, మ్యాన్‌హోల్ మూతలు మున్నాళ్లకే ధ్వంసమైపోతున్నాయి. ప్రతి సంవత్సరం మ్యాన్‌హోళ్ల మరమ్మతుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా సమస్య శాశ్వతంగా పరిష్కారం కావడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లేకుండా పనులు చేపడుతుండడంతో మున్నాళ్లకే ధ్వంసమైపోతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని దత్తసాయి కాలనీ, మయూరినగర్, ఎంఏనగర్, ప్రశాంత్‌నగర్, లక్ష్మీనగర్ కాలనీల్లో మ్యాన్‌హోళ్లు కుంగిపోయి కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల మూతలు లోపలికి కుంగిపోగా మరికొన్ని చోట్ల రోడ్డుకు ఎత్తుగా ఏర్పాటు చేయడం, మూతలు ధ్వంసం కావడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

- మ్యాన్‌హోళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే నిర్మాణం చేపట్టిన కొద్ది రోజులకే ధ్వంసమైపోతున్నాయని, వాటికి మరమ్మతులు చేసినా కొన్ని రోజులకే మళ్లీ అదే స్థితికి చేరుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల కక్కుర్తి కారణంగా ప్రజాధనం వృథా అవుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మ్యాన్‌హోళ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



ప్రశాంత్‌నగర్ నుంచి ఎంఏనగర్ వెళ్లే ప్రధాన రోడ్డులో ధ్వంసమైన మ్యాన్‌హోళ్లు

టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి



విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేస్తున్న సాయిబాబా

రాయదుర్గం: విద్యార్థులు పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు. ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఖాజాగూడ జెడ్పీహెచ్ఎస్ మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు టీచర్ రామచంద్రయ్య రచించిన పుస్తకం ‘బాలగేయాలు’ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రాంరెడ్డి, నరహరి, విద్యా కమిటీ చైర్మన్ సావిత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక జాతర

పటాన్‌చెరు టౌన్: సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకలుగా జాతర్లు నిలుస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం పెద్దకంజర్లలో శ్రీరేణుక ఎల్లమ్మ జాతర్లో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని నిర్వాహకులు ఆయన దృష్టికి తీసుకరావడంతో రూ.1,75,000లతో బోరు వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ...మంత్రి కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మణ్, సతీష్, శ్రీనివాస్, నిరంజన్, రమేశ్, గణేశ్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

హఫీజ్‌పేట్: బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సూచించారు. బుధవారం న్యూ హఫీజ్‌పేట్‌లోని ఫ్రెండ్స్ ఫంక్షన్‌హాల్‌లో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అన్నారు. పార్టీ అధ్యక్షుడు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనం నిర్వస్తున్నట్లు తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమ్మేళనంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు, ఏరియా కమిటీ సభ్యులు, బస్తీల అధ్యక్షులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, ఎంపీ రంజిత్‌రెడ్డి తదితరులు

ఎట్టకేలకు రిజిస్ట్రేషన్ కార్యాలయం

ఇక పటాన్‌చెరులోనే అన్ని లావాదేవీలు

పటాన్‌చెరు: పటాన్‌చెరు నియోజకవర్గంగా ఏర్పడిన నాటి నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయం వస్తుందని ఆశించిన స్థానికుల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. సంగారెడ్డి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధి నుంచి వచ్చే నెల ఒకటో తేదీన పటాన్‌చెరులో సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు కానుంది. పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయంలో కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లతో కూడిన కార్యాలయం, సిబ్బందితో ప్రాథమికంగా పాత తహసీల్దార్ భవంతి(గ్యాస్ గోదాం వెనుక)లో కొత్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు ఇతర ఆస్తులు రిజిస్ట్రేషన్‌తో పాటు పెళ్లిళ్ల, సంస్థల రిజిస్ట్రేషన్లకు ఇక నుంచి సంగారెడ్డి కార్యాలయం వెళ్లాల్సిన పని తప్పింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేసిన కృషితో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇదిలా ఉండగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటుకు విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వులు(జీఓ)లో కొన్ని లోపాలు ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పటాన్‌చెరుకు తరలిరానుందని ఆ జీఓలో వెలువరించారు. అయితే దానిపై స్పష్టత కొరవడిందని అధికార వర్గాలు పేర్కొన్నారు. ఆ జీఓ సవరణ ప్రక్రియ కొనసాగుతుందని, మొత్తానికి పటాన్‌చెరులో వచ్చే నెల ఒకటి నుంచి రిజిస్ట్రేషన్ లావాదేవీలు ప్రారంభం కానున్నాయని చెబుతున్నారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి కసరత్తు చేస్తున్నారు.

త్వరలో గృహలక్ష్మి పథకం

జిన్నారం(పటాన్‌చెరు): మహిళలకు ఉపయోగపడే విధంగా త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయనున్నదని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గుమ్మడిదలలో మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిమిదేళ్లలో ఎప్పుడూ లేనంతగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ప్రతిపక్షాలకు ఓటు అడిగే నైతిక హక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు హుస్సేన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

సోలక్‌పల్లి నుంచి రాళ్లకత్వ, శివానగర్‌ల మీదుగా కంజర్ల వరకూ డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రీబీటీ కోసం రూ.1.50కోట్ల నిధులు మంజూరు కాగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్పందించి తన సొంత, సీఎస్ఆర్ నిధులు కేటాయించి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు రూ.10కోట్లతో చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం తెల్లాపూర్‌లో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛత ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఇంటిని ఏవిధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా పరిసరాలను శుభ్రంగా ఉచ్చుకోవాలని కోరారు. మనం ఉండే పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు .తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను నిషేధించామని, వ్యాపారస్తులు, ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో తడి, పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



బహుమతులు అందజేస్తున్న సుధారాణి

పటాన్‌చెరు: ప్రస్తుత కాలంలో మహిళలు రాజకీయం, విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో సర్పంచ్ గడ్డం బాలమణి, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జెడ్పీటీసీ సుప్రజ, ఎంపీపీ సుష్మశ్రీలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి సన్మానించారు. అనంతరం జెడ్పీటీసీ సుప్రజ, ఎంపీపీ సుష్మశ్రీ మాట్లాడుతూ.. మహిళలు వంట గదికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని, ప్రపంచంలో మహిళల కన్నా మరో గొప్ప శక్తి లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభ, ఎంపీటీసీ అంజిరెడ్డి, వార్డు సభ్యులు భారతి, వనిత, సోని, లావణ్య, నారాయణ, మహిళలు పాల్గొన్నారు.

హైలైఫ్ జ్యువెల్స్ ఎగ్జిబిషన్ బ్రోచర్ విడుదల



మాదాపూర్: మోడల్స్ వస్త్రాభరణాలను ధరించి ర్యాంప్ వాక్ చేస్తూ హొయలొలికించారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో బుధవారం హైలైఫ్ జ్యువెల్స్ ప్రదర్శనకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మిస్ ఇండియా యూనివర్స్ 2022 దివితరాయ్‌తో కలిసి నిర్వాహకుడు డొమినిక్ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఏప్రిల్ 14,15,16 తేదీల్లో నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించనున్న డిజైన్‌లు, జ్యువెల్స్ గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మోడల్స్ పాల్గొని సందడి చేశారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



తారానగర్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు దృశ్యం

శేరిలింగంపల్లి: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి తారానగర్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హబీబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన దవాత్-ఏ-ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఉపవాస దీక్షలతో శాంతి నెలకొంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అందులో భాగంగానే షాదీముబారక్ పథకంతో పాటు వారి అభివృద్ధికి రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీరేశంగౌడ్, రఘునాథ్‌రెడ్డి, ప్రవీణ్, అక్తర్, మహ్మద్‌బేగ్, ఎండీ ఇబ్రహీం, లక్ష్మారెడ్డి, ఖాజాపాషా, సలీం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో భాగంగా చందానగర్ సర్కిల్ నుంచి పీజేఆర్ స్టేడియం వరకు చేపట్టిన స్వచ్ఛత ర్యాలీని సినీ దర్శకులు (కార్తికేయ-2 ఫేమ్) చందు మొండేటి, (బింబిసార ఫేమ్) మల్లిడి వశిష్ట, సర్కిల్ ఉప కమిషనర్ సుధాంశ్‌లతో కలిసి బుధవారం ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ప్రతి మహిళ తమ ఇంట్లోని తడి, పొడి వ్యర్థాలను వేరు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణానికి పెను ముప్పుగా తయారైన ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, వైద్యాధికారి కార్తీక్, పారిశుద్ధ్య అధికారి శ్రీనివాస్, పర్యావరణ అధికారి సంధ్యారాణి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు, కళ్ల అంజిరెడ్డి స్కూల్ విద్యార్థులు, సర్కిల్ పారిశుద్ధ్య ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన పెరగాలి



కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీ రితిరాజ్ తదితరులు

గచ్చిబౌలి: కరోనా కాలం తర్వాత సైబర్ క్రైమ్‌లు 300 శాతం పెరిగాయని సైబరాబాద్ డీసీపీ రితిరాజ్ పేర్కొన్నారు. ప్రజల్లో మరింతగా సైబర్ నేరాలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. బుధవారం గచ్చిబౌలి డీఎల్ఎఫ్ భవనంలోని కాగ్నిజెంట్ కార్యాలయంలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ స్పేస్ కొత్త మార్గాలతో మరింత క్లిష్టంగా మారుతుందన్నారు. సైబర్ నేరగాళ్లు విభిన్న పద్ధతులను ఉపయోగిస్తున్నారన్నారు. ప్రకటనలు, పెట్టుబడి, అద్దె, రుణం వంటి పలు రకాల మోసాల గురించి ఆమె వివరించారు. కాగ్నిజెంట్ ఉద్యోగులు, ఇన్‌స్పెక్టర్ రవీందర్, సబ్ ఇన్‌స్పెక్టర్ అలీమా, సైబర్ యోధులు, ఎస్‌సీఎస్‌సీ కోఆర్డినేటర్లు, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ సందర్శనకు విదేశీ ప్రతినిధుల బృందం



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీని ఫ్రాన్స్ రాయబార కార్యాలయానికి చెందిన ముగ్గురు సభ్యుల బృందం బుధవారం సందర్శించింది. విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం కోసం వారు హెచ్‌సీయూ అధికారులతో చర్చించారు. భారతదేశంలోని దక్షిణ భారత ఫ్రాన్స్ రాయబార కార్యాలయం సైన్స్ అండ్ అకడమిక్ కోఆపరేషన్ విభాగానికి చెందిన ఫ్రాంకోయిస్‌జేవియర్, సైన్స్ అండ్ అకడమిక్ కోఆపరేషన్ ఆఫీసర్ లూసిల్‌గిల్లెట్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫ్రాన్స్ మేనేజర్ మిత్రిన్‌రైఖాన్‌తో కూడిన బృందం హెచ్‌సీయూలో పర్యటించింది. హెచ్‌సీయూలోని అంతర్జాతీయ వ్యవహారాల కార్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ చేతన్‌శ్రీవాస్తవ వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాల గురించి వారికి వివరించారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: గ్రామీణ రహదారుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల చౌరస్తా నుంచి జిన్నారం మండలం కొడకంచి వరకు 6.6 కిలో మీటర్ల మేర నిర్మించ తలపెట్టిన బీటి రోడ్డు పనులకు బుధవారం పెద్ద కంజర్ల చౌరస్తాలో మరియు సోలక్ పల్లి చౌరస్తాలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... మెరుగైన రహదారి సౌకర్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నూతన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఒక కోటి15లక్షలు మంజూరు చేయగా, జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి రూ.7కోట్లు కేటాయించారన్నారు. త్వరితగతిన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్ గౌడ్, పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి

పటాన్‌చెరు టౌన్: మైనింగ్ నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించడంతో పాటు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని లక్డారం గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామంలో సర్వే నంబర్ 747లో టీఎస్ఏ స్టోన్ ఇండస్ట్రీస్ 10.12 హెక్టార్ల విస్తీర్ణంలో రఫ్ స్టోన్, మెటల్ మైనింగ్ కోసం కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో లక్డారం గ్రామస్తులతో పాటు ఎన్‌జీఓలు పాల్గొన్నారు. ఎన్‌జీఓలతో పాటు చాలా వరకు గ్రామస్తులు మైనింగ్ ఏర్పాటును స్వాగతిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తమ అభిప్రాయాలను అధికారులకు తెలిపారు. మైనింగ్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణను అదనపు కలెక్టర్ వీరారెడ్డి, పీసీబీ ఈఈ గీత, పటాన్‌చెరు తహసీల్దార్ పరమేశం , పోలీసు బందోబస్తు మధ్య చేపట్టారు. గ్రామస్తులు దుమ్ము, ధూళి రాకుండా మైనింగ్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. మైనింగ్ ఏర్పాటుపై నిర్వహించిన ప్రజాభిప్రాయల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తానన్నారు. ఆర్డీఓ నాగేశ్, పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి, అమీన్‌పూర్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, పటాన్‌చెరు ఎస్ఐ ప్రసాద్ రావు పాల్గొన్నారు.